# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 481 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్,ఆదివారం.05.10.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# జీవోనెం 7 ను తక్షణమే అమలు చేయాలి

## పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నర్సింగ్ విద్యలో న్యాయం చేయండి

## తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్.

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం,

నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్ 4



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోనెం.7 (తేదీ: 19.07.2021) ను తక్షణమే పూర్తిగా అమలు చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (TSSA) డిమాండ్ చేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం, పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నర్సింగ్ మరియు పరామెడికల్ కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటాలో చేరినా, వారికి కన్వీనర్ కోటా ఫీజు రేట్లకే స్కాలర్‌షిప్ (Post Matric Scholarship) ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయం ఇప్పటికీ అమల్లోకి రాకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని TSSA ఆవేదన వ్యక్తం చేసింది.

TSSA రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం మాట్లాడుతూ ం

"జీవోనెం.7 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది పైగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నర్సింగ్ మరియు పరామెడికల్ విద్యలో లబ్ధి పొందాలి. కానీ ఇప్పటికీ ఆ ఉత్తర్వు అమలు కాలేదు. ప్రభుత్వం వెంటనే జీవోనెం. 7ను మళ్లీ అమలు చేసి, పేద విద్యార్థులకు న్యాయం చేయాలి," అని డిమాండ్ చేశారు.

దామాల సత్యం జీవోనెం. 7 ను అమలు చేసి "నర్సింగ్ విద్య అంటే కేవలం ఉద్యోగం కాదు ం అది సేవ. పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ రంగంలోకి రావడం వలన సమాజంలో ఆరోగ్య సేవల స్థాయి పెరుగుతుంది. ప్రభుత్వం ఈ విద్యార్థులకు సహాయం చేయడం ద్వారా ఆరోగ్య రంగానికి, సమాజానికి గొప్ప మేలు చేస్తుంది" అన్నారు.

తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థి సంఘాలను, సామాజిక సంస్థలను ఈ డిమాండ్‌కి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవోనెం.7ని అమలు చేసి, పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు నర్సింగ్ విద్యలో న్యాయం చేయాలని విద్యార్థి సంఘం కోరింది.

# డ్రైవర్లకు ఆర్థిక సాయం ప్రారంభం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4

1. ప్రభుత్వం డ్రైవర్ల ఖాతాల్లో ?15,000 చొప్పున జమ చేసింది.
2. ఈ సాయం ప్రత్యేకంగా ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లకు అందజేయబడింది.
3. పథకానికి పేరు "ఆటో డ్రైవర్ల సేవలో" అని పెట్టారు.
4. ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు అధికారికంగా ప్రారంభించారు.
5. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,90,996 మంది డ్రైవర్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంట ఆయిల్ ఫామ్ ఎమ్మెల్యే జారె



దమ్మపేట మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 4

రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ రైతు ఆత్మీయ సమ్మేళనం దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామ సమీపంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సభలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రైతులను ఉద్దేశించి మాట్లాడారు పామాయిల్ సాగు రైతులకు బంగారు బాటగా నిలుస్తుందన్నారు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంటగా ప్రసిద్ధి చెందిందన్నారు ఆయిల్ ఫామ్ సాగులో రైతులు కొత్త పద్ధతులు నేర్చుకుంటే మరింత అధిక దిగుబడులు పొందగలరని సూచించారు రైతులకు అవసరమైన సహాయం ప్రభుత్వం నుంచి అందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై రైతులతో కలిసి పామాయిల్ సాగు ప్రాధాన్యతను వివరించారు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు ఈ సభలో పలు కంపెనీల ప్రతినిధులు రైతులకు కొత్త టెక్నాలజీ నూతన పద్ధతులు అధిక దిగుబడి సాధించే మార్గాలపై విలువైన సూచనలు ఇచ్చారు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పామాయిల్ సాగు కీలకమని నాయకులు ఉద్ఘాటించారు

# ఆ దుష్టులు మళ్లీ వస్తే అన్నీ పీకేస్తారు సీఎం చంద్రబాబు

## 2.9 లక్షల మంది డ్రైవర్ల ఖాతాల్లో రూ.436 కోట్లు జమ చేసిన కూటమి ప్రభుత్వం

## ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహాలో ప్రత్యేక యాప్ తీసుకొస్తామని చంద్రబాబు ప్రకటన

## డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ

## గత ప్రభుత్వ హయాంలో రోడ్లు ధ్వంసం అయ్యాయని, తాము బాగుచేశామని వెల్లడి

## పేదల సంక్షేమ పథకాల్లోనూ డబ్బులు దోచుకున్నారని తీవ్ర విమర్శలు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

అక్టోబర్ 4 రాష్ట్రంలో గత పాలకులు సృష్టించిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని, అలాంటి దుష్టులు మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలకు మిగిలినవి కూడా పీకేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాంటి వారి పాలన రాష్ట్రానికి ఇక వద్దని, ప్రజలే వారిని తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం జరిగిన 'ఆటోడ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఆటో, మ్యాక్సీ క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లను ఉద్దేశించి ప్రసంగించారు.

పేదల సంక్షేమ పథకాల్లోనూ డబ్బులు దోచుకున్న వారు రాజకీయాలకు పనికిరారని, ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవడమే నిజమైన పండుగని అన్నారు. అవే మనకు ఈ దసరా, దీపావళి పండుగల పాఠాలు. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు అని పేర్కొన్నారు. మీకు మంచి చేసిన కూటమి ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి అని సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం డ్రైవర్లకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది అర్హులైన డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లోకి రూ.436 కోట్లను నేరుగా జమ చేసినట్లు ప్రకటించారు. డబ్బులు ఖాతాలో పడ్డాయో లేదో చూసుకోవాలని ఆయన కోరగా, ఆటోడ్రైవర్లు తమ సెల్‌ఫోన్లలో వచ్చిన బ్యాంకు మెసేజ్‌లను చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఏ ఒక్కరికైనా సాంకేతిక కారణాలతో డబ్బు జమ




కాకపోతే, అర్హతలను పరిశీలించి వెంటనే జమ చేస్తామని హామీ ఇచ్చారు.

ఉబర్ తరహా యాప్.. సంక్షేమ బోర్డు

ఆటో డ్రైవర్ల కష్టాలను తీర్చేందుకు టెక్నాలజీని వినియోగిస్తామని చంద్రబాబు తెలిపారు. వారి కోసం ఉబర్ తరహాలో ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించి, బుకింగ్‌లు సులభంగా లభించేలా చూస్తామన్నారు. దీనికోసం ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ఆటో స్టాండుల వద్ద పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. డ్రైవర్ల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు 'ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు'ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. క్రమశిక్షణతో మెలిగి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా పర్యాటక రంగ అభివృద్ధికి సహకరించాలని డ్రైవర్లకు సూచించారు.

గత పాలనపై విమర్శలు.. కూటమి పాలనపై ప్రశంసలు

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, పాలన పూర్తిగా స్తంభించిపోయిందని చంద్రబాబు విమర్శించారు. రోడ్లన్నీ గుంతలమయంగా మారి, డ్రైవర్ల సంపాదనంతా రిపేర్లకే పోయేదని గుర్తుచేశారు. అన్యాయంగా జరిమానాలు వేసి వేధించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 16 నెలల్లోనే 23 వేల కిలోమీటర్ల రోడ్లను మరమ్మతులు చేసి, గుంతలు లేని రోడ్లను అందించామన్నారు.

పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు మూసివేశారని, తాము వాటిని పునఃప్రారంభించి రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దశలవారీగా అన్ని వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని, ఇందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే రాష్ట్రం, కేంద్రంలో అభివృద్ధి సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

# అమెరికాలో దుండగుడి కాల్పులు..హైదరాబాద్ విద్యార్థి మృతి

హైదరాబాద్: అమెరికాలో మరోసారి దారుణం చోటు చేసుకున్నది. ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో తెలంగాణకు చెందిన విద్యార్థి మృతి చెందాడు. ఎల్బీనగర్ పరిధిలోని బి.ఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బిడిఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. శనివారం తెల్లవారుజామున డాలస్‌లో దుండగుడు జరిపిన కాల్పుల్లో చంద్రశేఖర్ మృతి చెందాడు. బి.ఎన్ రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కు పోతోందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

చంద్రశేఖర్ మృతిపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.










# రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలి





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాల్ నందు మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం శనివారం. ఉదయము మక్తల్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేష్ కుమార్ మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి మాజీ ఎంపిపి గడ్డంపల్లి హనుమంతు మాజీ ఉప సర్పంచ్ కట్టా సురేష్ మత్స శాఖ జిల్లా మాజీ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ ఏ ఏం సి డైరెక్టర్లు ఎం శ్రీనివాసులు రంజిత్ రెడ్డి ఫయాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డర్ తాయప్ప కావలి శ్రీహరి చందాపూర్ రాములు భీమ్ రెడ్డి పూజ శివ గడ్డం రమేష్ రహమాత్ పాషా మరియు మండల పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండల కేంద్రంలో. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్లో అతిథి అధ్యాపక పోస్టుకు ఈ నెల 8 వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఈ నారాయణ గౌడ్ శనివారం తెలిపారు. పీజీలో 55% మార్కులతో పాసై ఉండాలని అలాగే నెట్, సెట్, పీహెచ్ఎ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# సైన్స్ ల్యాబ్ను సద్వినియోగం చేసుకోవాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలం హిందూపూర్ పాఠశాలను మండల విద్యాధికారి నిజాముద్దీన్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సైన్స్ ల్యాబ్ పరిశీలించి విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకునేందుకు సైన్స్ ల్యాబ్ పరికరాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉమేష్, పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన వాళ్లకే మొదటి ప్రాధాన్యత



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో.కృష్ణ మండల కేంద్రంలో స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన నాయకులకు ఎక్కువ అవకాశాలున్నాయని నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కృష్ణ మండల కేంద్రంలో ఉన్న జడ్పీటీసీ, ఎంపీటీసీలు కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో పిటీషన్ వేసిన రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయడం చట్ట విరుద్ధమని పిటిషన్ లో పేర్కొన్న మాధవరెడ్డి ప్రతివాదులుగా తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని చేర్చిన పిటిషన్ దారుడు తదుపరి విచారణను ఎల్లుండి కి వాయిదా వేసిన సుప్రీంకోర్టు..

# సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రవీందర్ సస్పెండ్

## ఓ కేసు విచారణలో లంచం డిమాండ్ చేసి వేధించిన ఎస్సై రవీందర్



**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

ఎస్సై వేధింపులతో మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న లోకేష్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన మృతుడి భార్య మల్టిజోన్-IIఐజీ ఆదేశాలతో విచారణ జరిపి..శాఖాపరమైన చర్యలు తీసుకున్న ఎస్. పి పరితోష్ పంకజ్

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎంపీ పురంధేశ్వరి




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

బ్రహ్మోత్సవాలు సందర్భంగా సేవలు చేసిన ఛైర్మన్,ఈవో,బోర్డు సభ్యులకు అభినందనలు బ్రహ్మోత్సవాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు భక్తుల ఆశీస్సులు వారిపై ఉంటాయని ఆశిస్తున్నాను శాంతి భద్రతలు,ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు భగవంతుడికి అన్యాయం చేయాలని చూస్తే అటువంటివారిని శిక్షిస్తారు.

# వైభవంగా ముగిసిన అమ్మ వారి నిమజ్జన కార్యక్రమం





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం లో గల ముత్యాలమ్మ తల్లి దేవాలయప్రాంగణం లో నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న కనక దుర్గ అమ్మవారు శనివారం పాల్వంచ పట్టణం లోని ప్రధాన పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని భద్రాచల పట్టణంలోని పవిత్ర గోదావరి నదీ తీరంలో అమ్మ వారి ని నిమజ్జనం చేయడం జరిగిందని ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్వాహకులు కొలవెన్ను దుర్గారావు లక్ష్మి దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుత్ అయ్యగారు కమిటీ సభ్యులు మహిళా భక్త బృందం చిన్నారులు సాయి, కొంకిమళ్ల ధ్రువిత, కొంకిమళ్ళ రిషిత, హంపి,బచ్చు వెంకట మోహన్ తారక్, బచ్చు జోషిత, పొదలి జస్విత తదితరులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి మండల జడ్పీటీసీ బరిలో రాయల

## క్రియాశీల రాజకీయాలలో అపారమైన అనుభవం కలిగిన వ్యక్తి శాంతయ్య సభ్యత్వ నమోదు కార్యక్రమములో కీలకపాత్ర పోషించిన రాయల

నివాస్ న్యూస్ చుంచుపల్లి ( హేమశ్రీ జిల్లా ప్రతినిధి ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం డిసిసి అధ్యక్షులు పొడేం వీరయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తలు సమావేశంలో మండలాల వారిగా జడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్,వార్డు మెంబర్ గా పోటీ చేసేవారి అప్లికేషన్స్ సేకరణలో భాగంగా శనివారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కొత్తగూడెం నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య చుంచుపల్లి మండల నుండి జడ్పీటీసీ అభ్యర్థిగా నిలబడటానికి రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మరియు డిసిసి అధ్యక్షులు పొడేం వీరయ్య కు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా శాంతయ్య మాట్లాడుతూ.. 1989నుండి కూడా కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అనాడు నుండి కూడా ఇప్పటి వరకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని,ఇప్పటి వరకు కూడా ఒక సామాన్య కార్యకర్తగా నే పార్టీలో కొనసాగుతున్న కానీ ఏనాడు కూడా ప్రజా ప్రతినిధిగా పోటీలో పాల్గొన లేదు. 1998 ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ గా పనిచేశాను,2018 నుండి 2024 వరకు కొత్తగూడెం నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులుగా కొనసాగాను, 2022 సం పిసిసి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ



పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ గా ఏ బ్లాక్ ఎస్సీ అసెంబ్లీ ఇంచార్జీ గా కూడా సేవలందించాను,పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమములో 45వేల సభ్యత్వాలు కొత్తగూడెం నియోజకవర్గం లో చేయడానికి అహర్నిశలు కష్టపడి పనిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా సభ్యత్వాలు చేయడంలో భాగస్వాముడినైనా అని అన్నారు. అధిష్టానం తనను గుర్తించి చుంచుపల్లి మండల జెడ్పీటీసీ టికెట్ అవకాశం కల్పించి ఇస్తే అత్యధిక మెజార్టీ తో గెలుపొందుతానని రాయల శాంతయ్య తెలిపారు ఈ కార్యక్రమములో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,కొప్పుల రమేష్, సిరంగీ శ్రీనివాస్, పక్రోద్దీన్,ఫయజుద్దీన్,తదితరులు పాల్గొన్నారు

# మరుగున పడ్డ ప్రజా మరుగుదొడ్లు : జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

కొత్తగూడెం పట్టణ పరిధిలో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు మరుగున పడిపోయాయని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు పబ్లిక్ ప్లేసులో మరుగుదొడ్లు నిర్మించాలని అనేక పోరాటాలు చేయగా గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట, హెడ్ ఆఫీస్ సంత వద్ద అదేవిధంగా బస్టాండ్ సెంటర్ లో నవభారత్ వారి ద్వారా నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు నేటి పాలకుల అసమర్థత వల్ల కొన్ని నెలలుగా తాళాలు వేసి దర్శనమిస్తున్నాయని, అధికారులు మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురాకపోవడం చాలా దౌర్భాగ్యమన్నారు.ప్రజల అవసరార్థం నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు ఎందుకు ప్రారంభించారు..ఇప్పుడు తీయకుండా ఎందుకు తాళలు వేశారని ప్రశ్నించారు. అధికారులు వెంటనే



స్పందించి పట్టణంలో నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్కు చేరుకున్న రక్షణ మంత్రి

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4 హైదరాబాద్ పర్యటనకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ వచ్చారు. నగరంలో జరుగుతున్న జీటో కనెక్ట్ కార్యక్రమం సందర్భంగా ఆయన ఇవాళ బేగంపేట ఎయిర్పోర్ట్కు చేరుకున్నారు. ఈ మేరకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎన్ రాంచందర్ రావు, పార్టీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎంపీ ఈటల రాజేందర్, నేతలు, అధికారులు ఎయిర్పోర్ట్లో ఆయనకు స్వాగతం పలికారు. రాజ్నాథ్ సింగ్ హైటెక్స్లో జరిగే జీటో కనెక్ట్ ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.



# ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలపై కేలండర్

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులు చదువుతున్న విద్యార్థుల ట్యూషన్ ఫీజులు (ఆర్టిఎఫ్) 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల బకాయిలు విడుదల చేసేందుకు కేలండర్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఆ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె రమణాజీ, జి రాజకుమార్ చౌదరి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ఫీజులు కూడా కేలండర్లో పొందుపరిచి విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.400 కోట్లు విడుదల చేసేందుకు ఇటీవల ఉత్తర్వులిచ్చిందని తెలిపారు. వీటిల్లో 2024-25 విద్యాసంవత్సరం చివరి సంవత్సరం చదివి వెళ్లిన విద్యార్థుల ఫీజులు దాదాపు రూ.230 కోట్లు కళాశాలలకు జమ చేశారని తెలిపారు. 2023-24 సంవత్సరం ఫీజుల జమ చేసేందుకు ప్రత్యేక జిఓ రావాలని సాంఘిక సంక్షేమశాఖ తెలిపిందని పేర్కొన్నారు.

# డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## డబ్బులు ఖాతాలో పడ్డాయో లేవో చూసుకోవాలని డ్రైవర్లను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు
## డబ్బులు పడ్డాయంటూ తమ సెల్ ఫోన్లల్లో వచ్చిన బ్యాంక్ మెసేజీలను చూపించిన లబ్ధిదారులు
## ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**



చంద్రబాబు, ముఖ్యమంత్రి కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరాయి. సంక్షేమం దరిచేరింది. ఆటో డ్రైవర్ల కోసం ఒక యాప్ తయారు చేసి బుకింగ్ లు వచ్చేలా చేస్తాం. ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల భవిష్యత్తు కోసం పనిచేస్తాం. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం. ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది.. మీకు మంచి చేసిన కూటమి ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి. ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సింది. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్ధిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఇవాళ ఆటో డ్రైవర్లు, మాక్సీ క్యాబ్, క్యాబ్ డ్రైవర్లకు పండుగ. గతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. డబ్బులన్నీ రిపేర్లకే సరిపోయేవి... జరిమానాలు కూడా వేసి వేధించారు. 2024లో జరిగిన ఎన్నికలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఈ స్ట్రైక్ రేట్ ఇంకా పెరగాలి. 16 నెలల క్రితం వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పాలన ఎక్కడికక్కడ ఆగిపోయింది. 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశాం. ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా రిపోర్టు చేస్తే అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం. స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు స్వేచ్ఛ ఇచ్చింది. ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి ఇవాళ వేదిక వరకూ వచ్చాను... వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను. గత పాలకులు అస్సలు పట్టించుకోకపోవటంతో రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. అన్నా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం. మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు నడవనీయలేదు. విజయవాడలో 90 శాతం వాహనాలు సీఎన్జీ ఇంధనంతోనే నడుస్తున్నాయి. వచ్చే రోజుల్లో అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. గతంలో పెద్ద ఎత్తున జరిమానాలు విధించేవారు... జరిమానాలు భారంగా కాకుండా చూస్తాం. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. క్రమశిక్షణగా ఉండి, ప్రజలకు సౌకర్యం కల్పించండి. తద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. ఆటోలను దశలవారీగా ఈవీలుగా మార్చేందుకు ప్రభుత్వం సహకరిస్తుంది. రాష్ట్ర పునర్నిర్మాణం, సుపరిపాలను కేవలం 16 నెలల్లోనే తెచ్చాం. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో అందరికీ ఉచిత ఆరోగ్య భీమా కల్పించాం. 25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతాయి. కేంద్రం అమలు చేసిన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. మన సంస్కృతిలో భాగమైన పండుగల్ని అంతే ఉత్సాహంతో చేసుకోవాలి. 16 నెలల క్రితం వరకూ పరదాలు కట్టుకుని, గోతులు తవ్వారు. ప్రజల్ని భయంలో ఉంచారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. పేదల సంక్షేమంలోనూ డబ్బులు బొక్కేసిన వాళ్లు రాజకీయానికి పనికిరారు. ఇలాంటి దుష్టశక్తులు రాకుండా, ప్రజలకు చెడు జరక్కుండా కాపాడుకోవాలి అదే మనకు ఈ దసరా, దీపావళి పండుగల పాఠాలు. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దుఆ దుష్టులు మళ్లీ వస్తే అన్నీ పీకేస్తాడు. అందుకే అలాంటి వారి పాలన మనకు వద్దు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి.

# ముగ్గురు అమ్మాయిలు ఆంధ్రా పేరును నిలబెట్టారు!

## జాతీయస్థాయి ఐటీఐ పరీక్షల్లో రాష్ట్ర విద్యార్థుల విప్లవాత్మక ఘనత: చరిత్ర సృష్టించిన 17 మంది టాపర్లు!




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4విద్య మరియు ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన దార్శనిక సంస్కరణలు నేడు సంచలనాత్మక ఫలితాలను అందిస్తున్నాయి. విద్యార్థులను కేవలం పాసయ్యి సర్టిఫికెట్లు తీసుకొనేవారిలా కాకుండా, అత్యున్నత నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తూ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు జాతీయస్థాయి ఐటీఐ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు.

ఢిల్లీ వేదికగా ఏపీ కీర్తి పతాకం

కూటమి ప్రభుత్వం తీసుకున్న పటిష్టమైన చర్యల ఫలితంగా.

17 మంది రాష్ట్ర విద్యార్థులు వివిధ ట్రేడ్లలో ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధించి దేశం దృష్టిని ఆకర్షించారు.

వీరిలో ముగ్గురు విద్యార్థులు సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా సత్కారం అందుకునే చారిత్రక గౌరవాన్ని దక్కించుకున్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన ప్రతిష్టాత్మక 'కౌశల దీక్షాత్ సమారోహ్' వేడుక ఈ అపూర్వ ఘట్టానికి వేదికైంది.

ప్రధాని ప్రశంసలు అందుకున్న ప్రతిభా మూర్తులు

జాతీయ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని ఇనుమడింపజేసిన ఆ ముగ్గురు విద్యార్థులు

పి. మధులత (R&AC టెక్నీషియన్)
డి. వందన (పెయింటర్ జనరల్ )
ఎస్. యామిని వరలక్ష్మి (WOOD WORK TECHNICIAN)

ఈ యువ టాపర్లు పొందిన సన్మానం, రాష్ట్రంలో నైపుణ్య శిక్షణకు లభించిన జాతీయ గుర్తింపుగా పరిగణించాలి.

మంత్రి లోకేష్ సంస్కరణలే ఈ విజయానికి పునాది

రాష్ట్ర విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాల కోసం పోటీ పడగలిగేలా, మంత్రి లోకేష్ ఐటీఐ కాలేజీలను పరిశ్రమలతో నేరుగా అనుసంధానించారు. వారికి అవసరమైన అత్యాధునిక సాంకేతిక, ఆచరణాత్మక శిక్షణను ప్రభుత్వం అందించడం ఈ విజయానికి ప్రధాన కారణం.

జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంత్రి లోకేష్ హృదయపూర్వకంగా అభినందించారు. దేశ, విదేశీ అగ్రగామి కంపెనీలతో కలిసి రాష్ట్ర విద్యార్థుల్లో నైపుణ్యం మరింత పెంపొందించేందుకు కృషి చేస్తామని, తద్వారా ప్రపంచ వేదికపై ఏపీ యువత అగ్రస్థానంలో నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ అపూర్వ విజయం ఆంధ్రప్రదేశ్ యువతరం సాధించిన ఘనత మాత్రమే కాదు, రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం. భవిష్యత్తులో మన విద్యార్థులు ప్రపంచ ఉపాధి మార్గాలకు రాజమార్గం వేయబోతున్నారని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి! ఇటీవలే పాలిటెక్నిక్ కళాశాలలో 93% పైగా విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్. తాజాగా ఈ విజయం. ఒక చదువుకున్న యువకుడు మంత్రిగా వచ్చి ప్రోత్సహిస్తే.. దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారు మన విద్యార్థులు. ఇదీ కావాల్సింది లోకేశ్ గారూ. 17 మందికీ అభినందనలు.

# రేవంత్ రెడ్డిపై ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యలు వీడియో విడుదల చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి

## ప్రశాంత్ కిషోర్ తానే గొప్పవాడిననే భ్రమలో జీవిస్తున్నారని వ్యాఖ్య
## ఆయన కొన్ని రాష్ట్రాలలో ఫెయిల్ అయిన నాయకుడు అని చురక
## పక్క రాష్ట్రాల గురించి కాకుండా బీహార్ గురించి ఆలోచించాలని హితవు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ప్రశాంత్ కిశోర్ ఇతర రాజకీయ నాయకులపై విమర్శలు చేస్తూ తానే గొప్పవాడిననే భ్రమలో జీవిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిశోర్ కొన్ని రాష్ట్రాలలో ఫెయిల్ అయిన రాజకీయ నాయకుడని విమర్శించారు. ఇప్పుడు జన్ సురాజ్ పార్టీ పేరుతో బీహార్ ప్రజలను ఆకర్షించాలనుకుంటున్నప్పటికీ, ఆయన సిద్ధాంతాలు అక్కడ పనిచేయడం లేదని అన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు రేవంత్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బీహార్ ఎన్నికల కోసం మాత్రమే ఇలా చేస్తూ ప్రతి ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి పేరును ఉపయోగించడం సరికాదని అన్నారు. బీహార్‌లో వలసలు తగ్గించడంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రశాంత్ కిశోర్ పక్క రాష్ట్రాల గురించి కాకుండా బీహార్ గురించి ఆలోచించాలని సూచించారు. బీహార్ అభివృద్ధి కోసం ప్రణాళికలు చెప్పకుండా ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను విమర్శించడమేమిటని ప్రశ్నించారు. రాజకీయాలు చేయాలనుకుంటే బీహార్‌కు ఏం చేస్తారో చెప్పాలని సూచించారు. బీహార్ ప్రజలను తక్కువ చేసి మాట్లాడిన రేవంత్ రెడ్డి తమ గడ్డపై అడుగుపెడితే తగిన గుణపాఠం చెబుతామని ఇటీవల ప్రశాంత్ కిశోర్ హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రానికి వెళ్లి రేవంత్ రెడ్డిని ఓడిస్తానని శపథం చేశారు. రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీ కూడా కాపాడలేరని అన్నారు. ఈ వ్యాఖ్యలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కసరత్తు హైదరాబాద్‌లో మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

హైదరాబాద్ ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ రోజు నగరానికి రానున్నారు. స్థానిక ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో పార్టీ వ్యూహరచనపై ఆమె సమీక్ష జరపనున్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపికపై స్పష్టత కోసం ఇప్పటికే మంత్రులకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం. టిపిసిసిచీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ సమక్షంలో మీనాక్షి, కాంగ్రెస్ సీనియర్ నేతలతో జూమ్ సమావేశంలో పాల్గొని అభిప్రాయాలు సేకరించనున్నారు. ఉపఎన్నికలో గెలుపు సాధించడానికి పార్టీ బలగాలను ఏకీకృతం చేయడం, అభ్యర్థి ఎంపికను చర్చించడం ఈ పర్యటనలో ప్రధాన ఎజెండాగా ఉండనుంది.

# ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ వ్యవహారం బయటపడింది.



**అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

విజయవాడ, విశాఖ, తమిళనాడుకు చెందిన తొమ్మిది మంది ముఠాగా ఏర్పడి, ఓ భవనంలో కల్తీ మద్యం తయారు చేస్తున్నారు. స్పిరిట్, కెమికల్స్‌తో మద్యం తయారు చేసి బ్రాండెడ్ సీసాల్లో నింపి, పాల వ్యాన్‌లో బెల్టు షాపులకు తరలిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి రూ.1.75 కోట్ల విలువైన మద్యాన్ని సీజ్ చేసి 9 మందిని అరెస్ట్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో దసరా కిక్ రూ.697 కోట్లు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

మద్యం రాష్ట్రంలో దసరా పండుగ సీజన్లో విక్రయాలు రికార్డులు సృష్టించాయి. గాంధీ జయంతి రోజున పండుగ రావడంతో దుకాణాలు మూసి ఉంటాయన్న ఉద్దేశంతో ముందే భారీగా కొనుగోళ్లు జరగాయి. సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబరు 1న రూ.86.23 కోట్లు.. కలిపి మూడు రోజుల్లో ఏకంగా రూ.697.23 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులో రూ.3,048 కోట్లుగా నమోదయ్యాయి.

# అధికారిక లాంఛనాలతో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అంత్యక్రియలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి(73) అంత్యక్రియలు ఇవాళ(శనివారం) మధ్యాహ్నం తుంగతుర్తిలోని తన వ్యవసాయ క్షేత్రంలో జరుగనున్నాయి. అధికారిక లాంఛనాలతో దామోదర్ రెడ్డి అంత్యక్రియలు నిర్వహించనుంది తెలంగాణ ప్రభుత్వం. నిన్న(శుక్రవారం) రాత్రి సూర్యాపేట నుంచి తుంగతుర్తికి చేరుకుంది దామోదర్ రెడ్డి భౌతికకాయం. ఈరోజు ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు ప్రారంభం కానున్నాయి. దామోదర్ రెడ్డి అంత్యక్రియలకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ప్రముఖులు హాజరు కానున్నారు. దామోదర్ రెడ్డిని కడసారి చూసేందుకు ఆయన అభిమానులు భారీగా తుంగతుర్తిలోని వ్యవసాయ క్షేత్రానికి తరలి వస్తున్నారు. కాగా, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి(73) అక్టోబర్1వ తేదీ (బుధవారం) రాత్రి 10 గంటలకు తుదిశ్వాస విడిచారు. కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నఆయన.. రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆరోగ్యం మరింత ఇబ్బందికరంగా మారడంతో కుటుంబ సభ్యులు దామోదర్‌రెడ్డిని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. కాగా, దామోద

# డితల్లమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణస్వీకారం

విజయనగరం టౌన్ : నివాస్ న్యూస్ ప్రతినిధి ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం శనివారం జరిగింది. దేవస్థానం అధికారులు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ హెూదాలో గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి. అశోక్ గజపతి రాజు, స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలక మండలి సభ్యులు ఆలయ అభివృద్ధిలో, పండగను విజయవంతంగా చేయడంలో కషి చేయాలని కోరారు.

# ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

## గత అయిదేళ్ల అరాచకపాలనలో ఆటోడ్రైవర్లను ఇబ్బందుల పాల్జేశారు
## యువగళంలో ఇచ్చిన హామీ మేరకు ఆటోలపై గ్రీన్ ట్యాక్స్ తగ్గించాం
## మీ రుణం తీర్చుకునేందుకే ఆటోడ్రైవర్ సేవలో పథకాన్ని ప్రవేశపెట్టాం
## ఆటోడ్రైవర్ సేవలో కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 4

అమరావతి గత ఎన్నికల్లో ప్రజలు మాపైన ఒక పవిత్ర బాధ్యత పెట్టారు. గత పాలకులు మీటింగ్ పెడితే పరదాలు, బారికేడ్లు కట్టేవారు. ఈరోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సామాన్యుల మాదిరి మీ ముందుకు వచ్చారు. మీ రుణం తీర్చుకోవడమే మా లక్ష్యం. అహర్నిశలు కష్టపడి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన ప్రతిహామీ నిలుపుకునే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవం సందర్భంగా విజయవాడ సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి లోకేష్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ సర్కారు ఉంది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో డబుల్ ఇంజన్ సర్కారు అద్భుతంగా పనిచేస్తుండటం వల్లే ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలుగుతున్నాం. ఇది మీ అందరి ప్రభుత్వం... మళ్ళీ వస్తాం... మీ పిల్లల భవిష్యత్తు చూసుకునే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఇంట్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నా... ఆటో ఎక్కిన వారిని నవ్వుతూ పలకరించేది ఆటో డ్రైవర్లు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర రాజకీయాల వరకూ చర్చించేది ఆటోలోనే అని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. పోయిన ఐదేళ్లు ఎంత అరాచక పాలన చేశారో చూసాం.. మీ మౌత్ పబ్లిసిటీ దెబ్బకి వై నాట్ 175 కాస్త కేవలం 11 అయ్యింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు డ్రైవర్ గా నటించిన సినిమా డ్రైవర్ రాముడు. మీ అందరి బాలయ్య.. నా ముద్దుల మావయ్య డ్రైవర్ గా నటించిన సినిమా లారీ డ్రైవర్. పవనన్న డ్రైవర్ గా నటించిన సినిమా అత్తారింటికి దారేది. అన్న ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసి చైతన్యరథంపై తిరిగితే ఢిల్లీ గడగడ లాడింది. మన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ఆటో డ్రైవర్ల కష్టాలు బాగా తెలుసు. ఆయన ఎప్పుడు అధికారంలో ఉన్నా ఆటో డ్రైవర్లకు సహాయం అందిస్తూనే ఉన్నారు. వారి కష్టాలు తీర్చేందుకే ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించింది.

ఒక ఆటో వెనుక రాసిన కొటేషన్ నాకు బాగా నచ్చింది. "వర్షం ఎలా పడుతుంది అని మీ పిల్లలు అడిగితే..దేవుడు కురిపిస్తాడని చెప్పొద్దు... ఒక మొక్క నాటితే ఒక చుక్క వర్షం పడుతుంది అని చెప్పండి.."అనే కొటేషన్ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ఒక ఆటో డ్రైవరన్న ప్రచారం చేస్తున్నాడు. అందరూ బాగుండాలి...అందులో నేనుండాలి. జరభద్రం భయ్యా..మనమంతా క్షేమంగా ఇంటికి చేరాలి వంటి ఆటో వెనుక కొటేషన్లు లాగానే వారు తమ మంచితనాన్ని చాటుకుంటున్నారు. పెద్దమనసున్న వ్యక్తులు ఆటోడ్రైవర్లు. ఆటోలో బ్యాగు మరిచిపోయి వెళ్లిపోతే....వెతికి మరీ అప్పగిస్తున్నారు. మొబైల్ వదిలిపోతే... తిరిగి ఇస్తున్నారు. విలువైన వస్తువులను పోలీసులకు అప్పగిస్తున్నారు. ఆటో యూనియన్ల ద్వారా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆటో వెనుక ఉండే నవ్వు తెప్పించే ఆహ్లాదకరమైన కొటేషన్లు అందరినీ ఆకట్టుకుంటాయి. అప్పుచేసి కొన్నానురా... నన్ను చూసి ఏడవకురా.. అని ఆశపెట్టకు.. అని బాధ పెట్టకు... వంటివి చాలా సరదాగా ఉంటాయి. ఎన్ని సమస్యలున్నా... ఎన్ని కష్టాలున్నా... నవ్వుతూ ప్రయాణీకులను ఆదరిస్తారు ఆటోడ్రైవర్లు. యువగళం పాదయాత్రలో ఆటో డ్రైవర్లతో సమావేశమై వారి సమస్యలు, కష్టాలు తెలుసుకున్నాను. కామన్ మ్యాన్ కార్ ఆటో... వానొస్తే తడవకుండా ఇంటిదగ్గర దింపేది మీరే. గత వైసిపి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. కుడి చేత్తో పది ఇచ్చి ఎడమ చేత్తో వంద లాగేశారు. వైసీపీ ఐదేళ్లలో పాలనలో గుంతలలో పడి ఆటోలకు జరిగిన ప్రమాదాలకు లెక్కేలేదు. పోయిన ప్రాణాలు ఎన్నో? ఆటోల రిపేర్లకు వేలకు వేలు ఖర్చు చేయలేక ఆటోలు అమ్ముకున్నారు. గతంలో గ్రీన్ ట్యాక్స్ పేరుతో బాదేశారు. వైసిపి హయాంలో గుంతలు పూడ్చే దిక్కు లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పవనన్న నేతృత్వంలో రూ. 3వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గుంతలు పూడ్చాము. పాత వాహనాలపై ఉన్న గ్రీన్ ట్యాక్స్ రూ. 20 వేలను రూ. 3 వేలకు తగ్గించాం. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా



ఆటో స్టాండ్లలో చార్జింగ్ పాయింట్, వాటర్, ఇతర మౌలిక సదుపాయాల కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

అప్పట్లో మంత్రి రోజా మహిళల్ని కించపరిచేలా మాట్లాడారు. ఆమెకు చీర,గాజులు ఇచ్చి నిరసన తెలిపేందుకు తెలుగు మహిళలు ఆటోలో వెళ్లారు. ఆటోలో మహిళలను తీసుకెళ్లిన హమీద్ బాషాకి చెందిన ఆటోని పోలీసులతో మంత్రి రోజా సీజ్ చేయించారు. ఈ విషయాన్ని చంద్రబాబు గారికి చెబితే ఎలాంటి సాయమైనా చేసి హామీద్ ను ఆదుకోవాలని చెప్పారు. సామాన్యుడి కారు ఆటో, వర్షం వస్తే ఇంటికి తీసుకెళ్లేది ఆటో డ్రైవర్లు. పిల్లల్ని భద్రంగా స్కూలుకి తీసుకెళ్లి తెచ్చేది మీరే...అనారోగ్యమైతే అంబులెన్సులా మారి ఆస్పత్రికి తీసుకెళ్లేది ఆటోవాళ్లే. పనికి వెళ్లాలన్నా, ఆఫీసుకు చేరుకోవాలన్నా, బస్సా, రైలు ప్రయాణాలకు ఫీడర్ వెహికల్ ఆటో మాత్రమే. మీరు ఆటో తోలడం ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నారు. మీ రుణం తీర్చుకునేందుకే ఈ పథకం పేరు ఆటో డ్రైవర్ల సేవలో అని పెట్టాం. కార్మికులు, డ్రైవర్లు భక్తిశ్రద్ధలతో తమ వాహనాలు పూజలు చేసి, ఆనందంగా దసరా పండుగ చేసుకున్నారు. దసరా అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఒక్కో డ్రైవరుకు రూ. 15000 ఇస్తున్నాం. సుమారు 3లక్షలమందికిడ్రైవర్లకు ఈ పథకం కింద రూ. 436 కోట్లు అందిస్తున్నాం.

ఆవకాయ్ పట్టాలన్నా , అంతరిక్షానికి వెళ్లాలన్నా, ఆటో తోలాలి అన్నా మహిళలే. నేను ఈ వేదిక కు వచ్చిన ఆటోను డ్రైవ్ చేసింది మహిళా ఆటో డ్రైవర్ స్వర్ణలత. ఆమె ఇంట్లో కష్టాలు నేను తెలుసుకున్నా. మగవాళ్లకన్నా ఆ అక్కే అద్భుతంగా ఆటోనడిపింది. స్వర్ణలత ఆటోతోలుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇంట్లో ఆమె భర్త సహకరిస్తున్నారు. కలసికట్టుగా కుటుంబాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పిల్లల్ని బాగా చదివించు కుంటున్నారు. కూటమి ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ కార్యక్రమాలు ఆవిడకు అందాయి. తల్లికి వందనం వచ్చింది, దీపం పథకంలో సిలెండర్లు వచ్చాయి, వారి అత్తగారికి ప్రజాప్రభుత్వంపెన్షన్ ఇస్తుంది. మహిళల్ని గౌరవిస్తేనే సమాజం బాగుపడుతుంది. మహిళలను కించపర్చేపదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. అలాంటి పదాల వాడకూడదు. మహిళలను గౌరవించడంపై ప్రతి ఆటోడ్రైవర్ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# శరవేగంగా పోలవరం పనులు పునరావాస నిధులపైనే సందిగ్ధం

## పోలవరం ప్రాజెక్టు పనుల్లో వేగం.. నిధుల బదిలీలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం
## పునరావాస నిధులు ప్రత్యేక ఖాతాకు మళ్లించకపోవడంపై కేంద్రం అసంతృప్తి
## గోదావరి వరద ప్రవాహంలోనూ కొనసాగుతున్న హెడ్‌వర్క్స్ పనులు
## ఈ డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేయాలని లక్ష్యం
## ఈ నెల 6న కేంద్ర జలశక్తి మంత్రితో ఏపీ జలవనరుల శాఖ మంత్రి భేటీ
## వచ్చే నెల నుంచే ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనుల ప్రారంభానికి సన్నాహాలు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

అక్టోబర్ 4 బహుళార్ధ సాధక ప్రాజెక్టు పోలవరం పనులు ఒకవైపు వేగంగా సాగుతుండగా, మరోవైపు నిర్వాసితుల సహాయ, పునరావాసానికి సంబంధించిన నిధుల విషయంలో తీవ్ర జాప్యం నెలకొంది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక ఖాతాకు పూర్తిగా బదిలీ చేయకపోవడంపై కేంద్ర జలశక్తి శాఖ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం ప్రాజెక్టు పురోగతిపై ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రం రూ. 5,052.71 కోట్లను విడుదల చేయగా, అందులో రూ. 1,830 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత ఖాతాకు బదిలీ చేయాల్సి ఉంది. అయితే, కేంద్రం నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తన ఖాతాలో జమ చేసుకుంది. పోలవరం కోసం ప్రత్యేకంగా తెరిచిన ఖాతాలోకి నిధులను పూర్తిగా మళ్లించకపోవడంపై కేంద్రం ఇటీవల అసహనం వ్యక్తం చేసింది. ఈ నిధులు బదిలీ అయితేనే సహాయ, పునరావాస కార్యక్రమాలు వేగవంతం చేసేందుకు వీలుంటుందని జలవనరుల శాఖ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, 41.15 మీటర్ల కాంటూరు పరిధిలో భూసేకరణ, పునరావాసం కోసం అదనంగా రూ. 1,107 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఈ పరిణామాల




నేపథ్యంలో ఈ నెల 6వ తేదీన కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పురోగతితో పాటు, నిధుల బదిలీ అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

వరదల్లోనూ ఆగని పనులు


గోదావరి నదికి వరద వస్తున్నప్పటికీ, పోలవరం హెడ్‌వర్క్స్ పనులు మాత్రం శరవేగంగా జరుగుతున్నాయి. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. అత్యంత క్లిష్టమైన డయాఫ్రమ్ వాల్ పనులలో ఇప్పటికే 56 శాతం (37,302 క్యూబిక్ మీటర్లు) పూర్తయ్యాయి. మిగిలిన పనులను ఈ డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బంకమన్ను ప్రాంతంలో జరుగుతున్న వైబ్రో కంపాక్షన్ పనులు కూడా 74 శాతం పూర్తయ్యాయి.

డయాఫ్రమ్ వాల్ నిర్మాణం డిసెంబర్ 31 నాటికి పూర్తి కాగానే, దానిపై ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులను ప్రారంభించాలని జలవనరుల శాఖ భావిస్తోంది. వాస్తవానికి ఈ పనులను వచ్చే నెల నుంచే మొదలుపెట్టి, 2027 జులై నాటికి పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అయితే, ఈసీఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్లకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జల సంఘం నుంచి ఇంకా ఆమోదం లభించాల్సి ఉంది.

# ఐటీ అధికారుల పేరుతో రూ.1 కోటి స్వాహా

గుంటూరు నివాస్ న్యూస్

అక్టోబర్ 4 గుంటూరు పట్టణం ఎస్ వి ఎన్ కాలనీ, అయిదవ లైను లో నివాసం ఉండే నల్లూరి వెంకటేశ్వర్లు, s/o సుబ్బయ్య అనే అతనికి సుమారు నాలుగు నెలల కిందట ఫేస్బుక్ మెసెంజర్ లో శైలజ అనే పేరుతో హాయ్ అని మెసేజ్ రాగా ఫిర్యాది కూడా హాయ్ అని రిప్లై ఇచ్చినారని, కాల్ బాయ్ గా వెళ్తే డబ్బులు వస్తాయని చెప్పినట్లు, అందుకు ఫిర్యాది తన వయసు 68 సంవత్సరాలని, తనకు మెసేజ్ గాని వాయిస్ కాల్ కానీ చేయవద్దని ఎంత చెప్పినా ఆమె సుమారు పది రోజులపాటు మెసేజ్లు చేయడం వాయిస్ కాల్స్ మాట్లాడటం చేసేదని, కొద్దిరోజుల తర్వాత వేరే నెంబర్తో ఫిర్యాదుకి ఫోన్లు చేసి తాము హైదరాబాద్ పోలీసులమనీ, మీరు మహిళలతో అసభ్యంగా చాట్ చేస్తున్నట్లు ఆమె భర్త ఇచ్చిన రిపోర్ట్ పై మీ మీద కేసు అయిందని, మిమ్మల్ని కేసు నుండి తప్పించడానికి డబ్బులు



ఇవ్వవలసి ఉంటుందని చెప్పి బెదిరించే వారిని, అలాగే మరో మొబైల్ నెంబర్తో ఫిర్యాదికి ఫోన్ చేసి తాము ఇన్కమ్ టాక్స్ అధికారులమని మీకు ఉన్న రైస్ మిల్లులో చాలా ట్రాన్సాక్షన్స్ జరుగుచున్నవని, మీ రైస్ మిల్లు పై రైడ్ చేయడానికి వస్తున్నామని, అలా రాకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని బెదిరించగా ఫిర్యాది భయపడి వారు చెప్పిన ఎకౌంట్స్ కు సుమారు ఒక కోటి రూపాయల వరకు డబ్బులు పంపినట్లు ఈ రోజున ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు పట్టాభిపురం పోలీస్స్టేషన్లో సీఐ కేసు నమోదు చేయడమైనది.

# తెలంగాణ జాగృతి 2 విడత రాష్ట్ర కార్యవర్గం



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4

సామాజిక కోణంలో తెలంగాణ జాగృతి రెండో విడత రాష్ట్ర కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో వెల్లడించారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎస్టీ నేత ఎల్.రూప్సింగ్నాయక్, ఉపాధ్యక్షులుగా రియాజుద్దీన్, మంచాల వరలక్ష్మి, పుస్నూరి శ్రీకాంత్రావు, కొట్టాల యాదగిరి, కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రంగు నవీన్ఆచారి, కార్యదర్శులుగా జాడి శ్రీనివాస్, గుంటి సుందర్, సేనాపతి అర్చన నియమితులయ్యారు.

# కొండాపూర్లో హైడ్రా కూల్చివేతలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4

హైదరాబాద్లోని కొండాపూర్లో మరోసారి హైడ్రా అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. ఇవాళ ఉదయం నుంచి భారీ పోలీసు బందోబస్తు మధ్య 36 ఎకరాల్లో నిర్మాణాలు కూల్చివేశారు. సర్వే నెంబర్ 59లో ఉన్న 36 ఎకరాల స్థలాన్ని 12 మంది రైతుల ఆధీనంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కూల్చివేతల విషయం తెలిసిన స్థానికులు భారీగా అక్కడకు చేరుకొని ఆందోళన చేస్తున్నారు. కూల్చివేతలు కొనసాగుతున్న స్థలానికి పోలీసులు మీడియాను అనుమతి ఇవ్వలేదు.

# మరో యూట్యూబర్ అరెస్టు

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4

హర్యానాలోని పల్వాల్ జిల్లాలో పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేశారనే ఆరోపణలపై పోలీసులు ఒక యూట్యూబర్ను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వ్యక్తిని వసీం అక్రమ్గా గుర్తించారు. మేవాట్ చరిత్రపై యూట్యూబ్లో వీడియోలు చేసే అక్రమ్, మూడేళ్లుగా పాకిస్థాన్ఏ జెంట్లతో సంబంధాలు కొనసాగిస్తున్నాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. అక్రమ్ ఫోన్లో నేరపూరిత సందేశాలు గుర్తించామని, ఫోన్ను ఫోరెన్సిక్ ల్యాబ్కు పంపించామని అధికారులు తెలిపారు.

# దత్తన్న అలాయ్ బలాయ్ అంటే ఆ మాత్రం ఉంటది




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4

దసరా తర్వాత రోజు దత్తన్న అలాయ్ బలాయ్ అంటే అందరికీ ఓ ఎమోషన్. రాజకీయాలకు అతీతంగా అందర్నీ ఒక్క చోట చేర్చి.. దత్తన్న ఇచ్చే ఆతిథ్యం అదరహో.. ప్రతి ఏటా అలాయ్ బలాయ్ ఫుడ్ వెరైటీలు ఆకర్షిస్తూనే ఉంటాయి. ఈ ఏడాది అదే రేంజ్ లో తన మెనూ ప్రిపేర్ చేశారు దత్తన్న..

40 క్వింటాళ్ల చికెన్.. అంటే 4 వేల కేజీల చికెన్. ఇది మామూలు విషయమా ఏంటీ.. అతిథుల కోసం 4 వేల కేజీల చికెన్ కర్రీ, ఫ్రై వండించారు. అంతేనా మరో 12 క్వింటాళ్ల మటన్ కొట్టించారు. అంటే 12 వందల కేజీల మటన్ కర్రీ, ఫ్రై తయారు చేయించారు దత్తన్న. చికెన్ మటన్ మాత్రమే కాకుండా చేపలు, రొయ్యలు పులుసులు, కర్రీ, ఫ్రై కూడా అలాయ్ బలాయ్ లో ఘుమఘుమలాడనుంది.

మటన్, చికెన్ తోపాటు తెలంగాణ వంటకాలు ఘుమఘుమలాడుతున్నాయి దత్తన్న అలాయ్ బలాయ్ లో. ఒకేసారి 500 మంది భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్స్ ఏర్పాటు చేశారు. మొత్తం 8 వేల మందికి భోజనాలు పెట్టనున్నారు. ఓవరాల్ గా వెజ్, నాన్ వెజ్ అన్నీ కలిపి 86 రకాల వంటకాలు ఉన్నాయి. 400 మంది కళాకారుల ఆటపాటలు అతిథులను అలరించనున్నాయి.

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఈ అలాయ్ బలాయ్ కు సినీ, రాజకీయ ప్రముఖులు అందరూ రాజకీయాలకు అతీతంగా హాజరయ్యారు.


# ఫాస్టాగ్ లేని వాహన దారులకు గుడ్ న్యూస్



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4

జాతీయ రహదారులపై ఫాస్టాగ్ చెల్లింపుల విషయంలో కేంద్రం రెండు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఫాస్టాగేని వాహనాలు జాతీయ రహదారుల్లోని టోల్ గేట్ల వద్ద ఇప్పటి వరకు సాధారణ రుసుముకు రెండింతల మొత్తం చెల్లించాల్సి వచ్చేది. నిబంధనను సడలించింది. ఇలాంటి వాహనదారులు నగదు రూపంలో అయితే ఇప్పటి మాదిరిగా రెండు రెట్లు చెల్లించాలి. అదే యూపీఐ ద్వారా 1.25 రెట్లు చెల్లిస్తే సరిపోతుంది. కొత్త నిబంధనలు నవంబరు 15 నుంచి అమలోకి వస్తాయి.

# దండం పెట్టుకుంటే సాలు ప్రసాదం లేదు!



తిరుమల నివాస్ న్యూస్ అక్టోబర్ 4

తిరుపతిలోని టీటీడీ ఆలయాల్లో గోవిందరాజస్వామి, కోదండరామస్వామి, కపిలతీర్థం తదితర భక్తులకు పూర్తిస్థాయిలో ప్రసాదాలు అందడం లేదు. నిత్యం 16-20 వేల మంది దర్శించుకుంటున్నా దిట్టం తక్కువగా ఉండటమే కారణం. ఉదాహరణకు, గోవిందరాజస్వామి ఉప ఆలయాలతో కలిపి రోజుకు కేవలం 125-135 కిలోల దిట్టమే ఇస్తున్నారు.

# వందేళ్ల ఆచారం.. పెళ్లి తంతు ఇక్కడ.. తాళి కట్టడం అక్కడ!



విజయనగరం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 4

ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో ఆర్యవైశ్య కుటుంబాలకు ప్రత్యేక ఆచారం కొనసాగుతోంది. పెళ్లి వేడుకలు గ్రామంలో జరిపినప్పటికీ, మంగళసూత్రం (తాళి) కట్టించే సమయానికి వధూ-వరులను పొలిమేర దాటించి అక్కడ చేస్తారు. వందేళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం గ్రామ దేవత 'ఎరుకమ్మ' శాపం వల్లనే అని గ్రామస్థులు చెప్తున్నారు. అయితే ఇటీవల కాలంలో కొందరు అక్కడ కొంచెం, ఇక్కడ కొంచెం కాకుండా ఊరవతలే మొత్తం పెళ్లిని జరిపిస్తున్నారని స్థానికులంటున్నారు.

# నేటి నుంచి ఆర్.బి.ఐ కొత్త రూల్స్ గంటల్లోనే చెక్కు క్లియరెన్స్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4

చెక్కులకు సంబంధించి నేటి నుంచి ఆర్ బి ఐ.కొత్త నియమాలు అమలులోకి వస్తున్నాయి. ఇకపై రోజుల తరబడి కాకుండా, చెక్కు ట్రంకేషన్ సిస్టం ఆధారంగా కొన్ని గంటల్లోనే క్లియర్ అవుతాయి. చెక్కును భౌతికంగా పంపాల్సిన అవసరం ఉండదు, దాని ఫోటో, వివరాలు పంపితే సరిపోతుంది. భద్రత కోసం పాజిటివ్ పే సిస్టమ్ను కూడా RBI తప్పనిసరి చేసిందిది

# స్నానానికి వెళ్లి ముగ్గురు దుర్మరణం



నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 4

తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా దేవరచర్ల గ్రామంలో దసరా పండుగ రోజు విషాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు యువకులు తుల్జా భవానీ అమ్మవారికి మొక్కులు చెలించేందుకు కుటుంబీకులతో వచ్చి ముగ్గురు భక్తులు మృతి చెందారు. తిరిగి వెళ్లే రోజు వాగులో స్నానం చేయడానికి వెళ్లారు. మొదట స్నానానికి దిగిన ఉమాసాయికాంత్(11) నీట మునిగాడు. అతన్ని రక్షించేందుకు వచ్చిన కేతావత్ రాము, వాంకుడావత్ పూర్ణ గోపాలభరత్ కూడా మృతి చెందారు. వీరికి ఈత రాదు.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్నిప్రారంభించేందుకు ఆటోలోనే విజయవాడలోని సింగ్ నగర్ స్టేడియంకు చేరుకున్నారు సీఎం చంద్రబాబు.



విజయవాడ నివాస్ న్యూస్ అక్టోబర్ 4

ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. సీఎం సభ జరుగుతుండగానే ఆటో డ్రైవర్ల ఖాతాల్లో రూ.15000 జమయ్యాయి. ఈ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, రాంప్రసాద్ రెడ్డి, సత్య కుమార్ యాదవ్, ఏపీ బీజేపీ అధ్యక్షులు మాధవ్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మరోసారి బస్ చార్జీలు పెంచనున్న తెలంగాణ ఆర్టీసీ




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4

ఫ్రీ బస్సు భారం ప్రజలపై మోపేందుకు సిద్ధపడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలోని సిటీ బస్సులు చార్జీలను పెంచనున్నట్లు ప్రకటించిన ఆర్టీసీ సంస్థ ఆర్డినరీ బస్సులో 1 నుండి 3 స్టాపుల వరకు రూ.5 4 స్టాపుల తరువాత రూ.10 పెంపు డీలక్స్ లేదా ఏసీ బస్సుల్లో మొదటి స్టాప్ వరకు రూ.5, రెండవ స్టాప్ నుండి రూ.10 పెంచేందుకు ఆర్టీసీ నిర్ణయం పెరిగిన ధరలు అక్టోబర్ 6వ తేదీ నుండి అమలులోకి వస్తాయని వెల్లడించిన తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం.

# వైభవంగా ముగిసిన అమ్మవారి నిమజ్జన కార్యక్రమం

నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం లో గల ముత్యాలమ్మ తల్లి దేవాలయప్రాంగణం లో నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న కనక దుర్గ అమ్మవారు శనివారం పాల్వంచ పట్టణం లోని ప్రధాన పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని భద్రాచల పట్టణంలోని పవిత్ర గోదావరి నదీ తీరంలో అమ్మ వారి ని నిమజ్జనం చేయడం జరిగిందని ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్వాహకులు కొలవెన్ను దుర్గారావు లక్ష్మి దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుత్ అయ్యగారు కమిటీ సభ్యులు మహిళా భక్త బృందం చిన్నారులు సాయి, కొంకిమళ్ల ధ్రువిత, కొంకిమళ్ళ రిషిత, హంపి,బచ్చు వెంకట మోహన్ తారక్, బచ్చు జోషిత, పొదలి జస్విత తదితరులు పాల్గొన్నారు.



# బువ్వ ఎక్కువ తాకత్ తక్కువ తెలంగాణలో బ్యాలెన్స్‌డ్ ఫుడ్ తీసుకుంటలేరు.

**తినే తిండిలో 67% అన్నమే..**
**మొత్తం ఆహారంలో 70% కార్బోహైడ్రేట్లే**
**కూరలు, పండ్లు తక్కువగా తింటున్నరు**
**ప్రోటీన్లు, మినరల్స్, విటమిన్లు అందక రోగాలు**
**కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలతో ప్రాణాలకు ముప్పుబి**
**ఐసీఎంఆర్ స్టడీలో వెల్లడి**

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 4 హైదరాబాద్, వెలుగు: ఆరోగ్యం బాగుండాలంటే మనం తినే తిండి బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలని డాక్టర్లు చెప్తుంటారు. అన్నంతో పాటు ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్సగిన మోతాదులో తీసుకోవాలని సూచిస్తుంటారు. కానీ, మన తెలంగాణలో మాత్రం బ్యాలెన్స్‌డ్ డైట్‌ను నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) స్టడీలో తేలింది.




తాకత్ ఇచ్చే తిండిని వదిలిపెట్టి, పిండి పదార్థాలు తప్ప మరేమీ లేని ఉత్త అన్నాన్ని తెలంగాణ వాళ్లు ఎక్కువ తినేస్తున్నారని

వెల్లడైంది. తెలంగాణ ప్రజలు తినే తిండిలో 67 శాతం అన్నమే ఉంటున్నదని ఈ అధ్యయనం తేల్చింది. ఈ స్టడీ కోసం ఐసీఎంఆర్ దేశవ్యాప్తంగా 1.24 లక్షల మంది నుంచి వివరాలను సేకరించింది. నేషనల్ గైడ్‌లైన్స్ ప్రకారం రోజూ 2వేల క్యాలరీల ఫుడ్ తీసుకోవాల్సి ఉంటుంది. అందులో కేవలం 50 శాతం లోపు మాత్రమే కార్బోహైడ్రేట్స్ ఉండాలి. కానీ, మన రాష్ట్రంలో మాత్రం మొత్తం ఫుడ్‌లో 70 శాతం మేర కార్బోహైడ్రేట్స్ ఉంటున్నాయని తమ స్టడీలో తేలినట్టు ఐసీఎంఆర్ వెల్లడించింది.

ప్రోటీన్లు, విటమిన్లు తక్కువే

రాష్ట్రంలో కొవ్వు కూడా ఎక్కువే తింటున్నట్టు స్టడీలో తేలింది. నేషనల్ గైడ్‌లైన్స్ ప్రకారం 10 శాతం కన్నా తక్కువగా కొవ్వు పదార్థాలు తీసుకోవాల్సి ఉన్నా అంతకుమించి 25 శాతం కొవ్వు పదార్థాలు తింటున్నారని అధ్యయనం స్పష్టం చేసింది. అదే సమయంలో ప్రోటీన్లు, విటమిన్లు మాత్రం చాలా తక్కువగా తీసుకుంటున్నారని ఐసీఎంఆర్ ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రోటీన్, విటమిన్ల ఫుడ్ కేవలం 10 శాతం వరకే ఉంటున్నదని తేల్చి చెప్పింది. పండ్లు చాలా తక్కువగా తింటున్నారని పేర్కొంది. జొన్న రొట్టె, గోధుమ రొట్టె వంటివి తింటున్నా. ఆశించిన స్థాయిలో లేదని వెల్లడించింది. ప్రోటీన్ కోసం

ఎక్కువగా చికెన్‌పైనేబి ఆధారపడుతున్నారని, పప్పు తక్కువగా తింటున్నారని పేర్కొంది. ఇటీవల పాలు, పెరుగు వాడకం మాత్రం పెరిగిందని వెల్లడించింది.

ఈశాన్య రాష్ట్రాల్లోనే అన్నం ఎక్కువ

దేశంలో అన్నం ఎక్కువ తింటున్న రాష్ట్రాల జాబితాలో ఈశాన్య రాష్ట్రాలే టాప్‌లో ఉన్నాయని స్టడీ తేల్చింది. ఆయా రాష్ట్రాల్లో 99 శాతం అన్నమే తింటున్నారని, ఈ డైట్ బ్యాలెన్స్ మరీ దారుణంగా ఉందని పేర్కొంది. అదే సమయంలో మహారాష్ట్ర, బిహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గోధుమలు, సజ్జలు, జొన్న పిండితో చేసిన రొట్టెలను ఎక్కువగా తింటున్నారని, వాళ్ల డైట్‌లో అదే 80 శాతం వరకు ఉంటున్నదని స్టడీ తేల్చింది.బి

చర్యలు తీసుకోవాల్సిందే

కేంద్రం సహా రాష్ట్రాల ప్రభుత్వాలుఈ విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఐసీఎంఆర్ సూచిం చింది. బ్యాలెన్స్‌డ్ డైట్ ఉండేలా ప్రణాళికలను ప్రభుత్వాలు రచించాల్సిన అవస రం ఉందని స్పష్టం చేసింది. న్యూట్రిషన్ ప్లాన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందని తేల్చి చెప్పింది.

షుగర్, గుండె జబ్బులు పెరుగుతున్నయ్

ఫుడ్‌లో బ్యాలెన్స్ లేకపోవడం వల్ల దేశంలో షుగర్, గుండె జబ్బులు పెరుగుతున్నాయని ఐసీఎంఆర్ ఆందోళన వ్యక్తం చేసింది. దేశ జనాభాలో ఇప్పటికే 12 శాతం మంది షుగర్ బారిన పడ్డారని, మరో 15.4 శాతం మంది ప్రీ డయాబెటిస్ స్టేజ్‌లో ఉన్నారని పేర్కొంది. 28.6 శాతం మంది ఊబకాయంతో ఉన్నారని, 40 శాతం మంది కుండ పొట్టతో లావెక్కారని ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో సంభవిస్తున్న మరణాల్లో 68 శాతం (63 లక్షలు) గుండె, షుగర్ సంబంధిత జబ్బుల వల్లేనని పేర్కొంది. ఈ జబ్బుల భారం దేశ జీడీపీలో 2.5 శాతం అని పేర్కొంది.

2060 నాటికి దాదాపు వీటి మీదే రూ.75 లక్షల కోట్లు ఖర్చు పెట్టాల్సి వస్తుందని అంచనా వేసింది. మరోవైపు దేశంలో 15 శాతం మంది సిగరెట్, బీడీ వంటివి తాగుతుంటే.. ఇది ఊర్లలోనే ఎక్కువగా ఉందని ఐసీఎంఆర్ పేర్కొంది. ఊర్లలో 16 శాతం మంది ధూమపానం చేస్తుంటే, సిటీల్లో 14 శాతం మంది చేస్తున్నట్టు తెలిపింది. ఇక దేశంలో 15 శాతం మంది మందు తాగుతున్నట్టు తెలిపింది.

# కళ్యాణదుర్గం లో పండగలా 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమం

**హామీ ఇవ్వకపోయినా ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందిస్తున్నారు.. ఎమ్మెల్యే అమిలినేని**
**వాహనదారులు ప్రతి ఒక్కరు లైసెన్సులు తీసుకోండి**
**ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వంలో వాహనమిత్ర ద్వారా 15 వేలు జమ చేసిన కూటమి ప్రభుత్వం**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

అక్టోబర్ 4 రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడంతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడతారు అనే ఉద్దేశ్యంతో మంత్రుల సమావేశంలో ప్రత్యేకంగా చర్చించి ఆటో డ్రైవర్లకు ప్రతి ఏడాది 15 వేల రూపాయలు అందించడం జరిగిందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుంచి ఆటోలతో ర్యాలీగా అంబెద్కర్ సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ప్రజావేదికకు చేరుకుని సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఆటోలను మైనర్లు నడుపుతున్నారని, అలాగె లైసెన్సులు లేకుండా కూడా చాలా మంది ఆటోలను నడుపుతున్నారని అందులో మార్పు రావాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా లైసెన్స్ తీసుకోవాలని అందుకు అవసరమైన డబ్బులు కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం




అందరికి సంక్షేమ పథకాలు అందిస్తోందని అందులో భాగంగానే ఆటో డ్రైవర్లకు ప్రతి ఏడాది వారికి కూడా ఆదుకోవాలని లక్ష్యంతో 15 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసిందని అన్నారు.. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 323 మంది లబ్ధిదారులకు లబ్ది చేకూరిందని వచ్చే ఏడాది ఈ సంఖ్య పెరిగేలా వాహన డ్రైవర్లు లైసెన్స్ తీసుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ టీ ఓ అధికారులకు తెలియజేశారు.. అలాగే లైసెన్స్ తీసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే అందుకు అవసరమైన డబ్బులు కూడా తానే బరిస్తానని తెలిపారు.. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు..

# 'బుల్డోజర్ పాలన'తో కాదు..

పోర్ట్ లూయిస్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ కీలకవ్యాఖ్యలు చేసారు. భారత న్యాయవ్యవస్థ బుల్డోజర్ పాలనతో కాకుండా చట్టబద్ధ పాలన ద్వారా పని చేస్తుందన్నారు. "అతి పెద్ద ప్రజాస్వామ్యంలో చట్ట పాలన " అనే అంశంపై మారిషస్‌లో జరిగిన ఒక సదస్సులో సిజెఐ మాట్లాడుతూ విచారణ, చట్టపరమైన ప్రకియ లేకుండా ఇళ్లను కూల్చడం చట్టాన్ని ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఆశ్రయం పొందటం, నివసించడం పౌరుల ప్రాథమిక హక్కు అని వివరించారు. నిర్ధారణ కాకుండా నిందితుల ఆస్తులను ధ్వంసం చేయడం సరికాదని, తాను ఇచ్చిన తీర్పుతో ఇళ్ల కూల్చివేతను నిలుపు చేసామని ఆయన గుర్తు చేశారు. న్యాయమూర్తి ఒకేసారి జ్యూరీ, ఉరిశిక్షకుడిగా వ్యవహరించలేరన్నారు. భారత రాజ్యాంగం అమల్లో ఉన్న ఈ 75 సంవత్సరాల్లో చట్ట నియమం అనే భావన చట్ట గ్రంధాలకు మించి అభివృద్ధి చెంది సామాజిక, రాజకీయ రంగాల్లో ఒకే విధంగా వ్యాపించిందని విశ్లేషించారు. చట్ట పాలన అనేది కఠినమైన సిద్ధాంతం కాదని, పార్లమెంట్, ప్రజలు, దేశాల చరిత్ర మధ్య అనేక తరాలుగా జరిపే సంభాషణగా అభివర్ణించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌లను ప్రస్తావిస్తూ దేశ చట్టబద్ధ పాలనలో వారి దృక్పథం అంతర్లీనంగా కనిపిస్తుందన్నారు.

# అధికారులు లేక స్తంభించిన పాలన

సీతానగరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గల ఉన్నతాధికారులంతా వివిధ కారణాలతో లేకపోవడం వల్ల ప్రజాసేవలు స్తంభించిపోయాయి. ఎంపిడిఒగా పనిచేస్తున్న ఎంఎల్ఎన్ ప్రసాద్ సామర్లకోటలో 40 రోజులు పాటు శిక్షణ నిమిత్తంగా వెళ్లిపోయారు. ఆయన స్థానంలో ఇఒపిఆర్‌డి పనిచేస్తున్న కెకె కుమార్ వర్మ అనారోగ్యం కారణంగా సెలవు పెట్టారు. కార్యాలయ ఎఒ వెంకట్రావు కూడా సెలవు పెట్టారు. ఇక కార్యాలయ సూపరింటెండెంట్ ఎంపి పిఒగా వెళ్లిపోవడంతో కార్యాలయం అంతా ఖాళీ అయ్యిపోయింది. అలాగే మండల ఇంజనీరింగ్ అధికారి పోస్టు ఖాళీగా ఉంది. దీంతో అన్నిశాఖలూ ఇన్‌ఛార్జి పాలనలోనే కొనసాగుతుంది.

# పీహెచ్ సీ వైద్యుల డిమాండ్లను పరిష్కరించేందుకు సిద్ధం

## సీఎంతో చర్చిస్తా... విధుల్లో చేరండి మంత్రి సత్యకుమార్ యాదవ్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

పీహెచ్ సీ వైద్యుల డిమాండ్లను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆమోదయోగ్యమైన డిమాండ్ల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు. పీజీ ఇన్ సర్వీస్ కోటా కింద 15 శాతం సీట్లను అన్ని స్పెషాల్టీల్లో 2029–30 విద్యా సంవత్సరం వరకు కొనసాగించాలని, టైం బౌండ్ ప్రమోషన్లు, నోషనల్ ఇంక్రిమెంట్లు, ఇతర ఆర్థికపరమైన డిమాండ్లను నెరవేర్చాలని, ఆసుపత్రులకు దూరంగా ఉంటూ.. గత నెల 28 నుంచి పీహెచ్సీ వైద్యులు ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ రఘునందన్, ఇతర అధికారులతో శనివారం రాత్రి అత్యవసరంగా సమావేశమయ్యారు.

కమిటీ 103 పోస్టులే అవసరమని చెప్పినప్పటికీ...

తాజా పరిణామాలపై మంత్రికి అధికారులు వివరించిన ప్రకారం పీజీ ఇన్ సర్వీస్ కోటా అమలు ఎలా ఉండాలన్నదానిపై అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ 2025–26 సంవత్సరానికి సంబంధించి బోధానాసుపత్రుల్లో 100 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు, సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 3 మాత్రమే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. దీని ప్రకారం 103 పోస్టులకు సంబంధించి మాత్రమే ఇన్ సర్వీస్ కోటా ఈ ఏడాదికి అమలు చేయాలి. కానీ, వైద్యుల సంఘం విజ్ఞప్తి మేరకు ఉదారంగా వ్యవహరించినందున 190 మంది ఇన్ సర్వీస్ కోటాలో సీట్లు పొందుతున్నారు

ప్రస్తుత గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది నవంబరులో 327 మంది, 2026 నవంబరులో 450 మంది, 2027 నవంబరులో 312 మంది చొప్పున ఇప్పటికే చదువుతున్న పీజీ (పీహెచ్సీ వైద్యులు)లు విధుల్లోకి వస్తారు. వాస్తవానికి జీరో



వేకన్సీ విధానంలో ఖాళీ అయిన పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీచేస్తున్నందున ఖాళీలుండడంలేదు అని వివరంచారు

సీఎంతో చర్చిస్తా

పీహెచ్సీ వైద్యులు వెంటనే విధుల్లో చేరాలి. in సర్వీస్ కోటా, ఉద్యోగ సర్వీస్ డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా, సానుభూతితో వ్యవహరించాలని కృతనిశ్చయంతో ఉంది. టైం బౌండ్ పదోన్నతులు, ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇంక్రిమెంట్ల గురించి చర్చించి, ప్రభుత్వానికి సిఫారసులు చేసేందుకు ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీ వేశాం. అని వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వైద్యులకు తెలియ చేశారు.

# జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలతో పవన్‌కల్యాణ్ భేటీ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

ముగ్గురు మినహా సమావేశానికి హాజరైన జనసేన ఎమ్మెల్యేలు.పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని సూచించిన పవన్. నామినేటెడ్ పోస్టులపై ఎమ్మెల్యేల అభిప్రాయాలు సేకరించిన పవన్. క్షేత్ర స్థాయిలో కూటమి నేతలతో కలిసి పనిచేయాలని పవన్ ఆదేశం. అభిప్రాయ బేధాలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని పవన్ సూచన.గంటకు పైగా కొనసాగుతున్న జనసేన ఎమ్మెల్యేల సమావేశం.

# పూర్వోదయ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

## ఏపీలో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలి

## సామూహిక పశువుల షెడ్ల నిర్వహణ బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పజెప్పాలి

## వ్యవసాయ అనుబంధ రంగాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పూర్వోదయ స్కీంను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పూర్వోదయ మిషన్ లో భాగంగా వ్యవసాయ అనుబంధం రంగాల్లో రూపొందించుకోవాల్సిన ప్రణాళికలపై సీఎం చంద్రబాబు శనివారం క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు. ఉద్యాన పంటలు, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు.. వాటిపై ఆధారపడిన వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చూడాలన్నారు. ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా మార్కెట్ పరిధిని విస్తరించాలని.. అలాగే రాష్ట్రాభివృద్ధికి మరింతగా తోడ్పడేలా ఉద్యాన, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రధాన పంటలతో పాటు... అంతర పంటలు వేయడం ద్వారా కూడా ఆదాయం రెట్టింపయ్యేలా చూడాలన్నారు. అలాగే జాతీయంగా.. అంతర్జాతీయంగా హై డిమాండ్ ఉన్న ఉత్పత్తులపై అధ్యయనం చేసి.. ఆ మేరకు ఎగుమతులకు అనుగుణంగా ఉత్పత్తి చేపట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి పంటలకు డిమాండ్ ఉంటుందో అంచనా వేసి... దానికి అనుగుణంగా ఆ పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. మన వాతావరణంలో ఏయే పంటలు పండుతాయో అధ్యయనం చేస్తే.. మన వాతావరణంలో పండించగలిగే అన్ని రకాల పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పించాలని సీఎం వివరించారు.

రైతులను పరిశ్రమలకు అనుసంధానం చేయాలి

ప్రతి రైతును పరిశ్రమలకు అనుసంధానం చేసేలా ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇలా చేయగలిగితే... రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లదని చెప్పారు. ఈ మేరకు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎఫ్పీఓలకు కేంద్రం ఆర్థికంగా అండగా నిలుస్తోందని చంద్రబాబు వివరించారు. ఉద్యాన రంగ రైతులకు.. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు అందరికీ కలిసి వచ్చేలా ఓ వర్క్ షాప్ నిర్వహించాలని ఆదేశించారు. అన్ని రకాల ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబులిటీ వచ్చేలా చూడాలని



చెప్పారు. అలాగే ఆక్వా ఉత్పత్తుల సాగు రెట్టింపయ్యేలా చూడాలన్నారు. ఆక్వా కల్చర్ యూనివర్శిటీ ఏర్పాటుపై ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న లాజిస్టిక్స్ ను కూడా పూర్తిగా వినియోగించుకోగలిగితే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి ప్రతి రైతుసేవా కేంద్రం పరిధిలో 2 వేల హెక్టార్ల వ్యవసాయ, ఉద్యాన పంటలు ఉన్నాయని... ఆ రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏయే పంటలు ఉన్నాయనే విషయాన్ని విశ్లేషించి... రైతులకు అన్ని రకాలుగా అవగాహన కల్పించేలా రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బందిని వినియోగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్లస్టర్ ఆధారంగా పశువుల కోసం సామూహిక షెడ్ల నిర్మాణంపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పశువుల కోసం ఏర్పాటు చేసే సామూహిక షెడ్ల నిర్వహణ, పశు పోషణ బాధ్యతలను డ్వాక్రా సంఘాలకు అప్పచెప్పే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. పశువుల షెడ్ల ఏర్పాటుతో పాటు.. పాల ఉత్పత్తి యూనిట్లు, చిల్లింగ్ యూనిట్లు, దాణా బ్యాంకులు, బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పశువుల సంఖ్యను పెంచడం, పాల ఉత్పత్తి పెరిగేలా చూడడం... పశు వ్యాధులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని.. ఆ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఉండేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు.

# సర్పంచ్ స్థానానికి పోటీ చేయాలంటే అర్హతలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

అర్హతలు:–

1. సర్పంచ్ స్థానానికి పోటీ చేయాలి అనుకునే వ్యక్తి కచ్చితంగా గ్రామపంచాయతీలో స్థానికుడై ఉండాలి.
2. ఎవరైతే పోటీ చేయాలనుకుంటున్నారో వారి పేరు పంచాయతీ ఓటింగ్ లిస్టులో నమోదై ఉండాలి.
3. సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసే సమయానికి పోటీ చేయాలి అనుకునే వ్యక్తి వయసు 21 సంవత్సరాలు నిండి ఉండాలి.
4. ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీ అభ్యర్థులు జనరల్ కేటగిరి నుంచి కూడా పోటీ చేయడానికి ఆస్కారం ఉంది.
5. మహిళలకు రిజర్వు చేసిన స్థానాలతో పాటు అదే కేటగిరిలోని జనరల్ స్థానాల్లోనూ పోటీ చేయవచ్చు.

ఈ క్రింది వారు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు :–

1. గ్రామ సేవకులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఎయిడెడ్ సంస్థల ఉద్యోగులు సర్పంచ్ పోటీకి అనర్హులు.
2. చట్టం ద్వారా ఏర్పడిన ఏదైనా సంస్థకు చెందిన ఉద్యోగులు పోటీకి అనర్హులు.
3. నేరానికి పాల్పడి శిక్ష పడిన వారు పోటీకి అనర్హులు.
4. నేర శిక్షను అనుభవించిన తర్వాత ఐదు సంవత్సరాలు పూర్తి కాని వారు కూడా అనర్హులు.
5. మతిస్థిమితం లేని వారు.బదిరులు, మూగవారు అనర్హులు.
6. పౌరహక్కుల పరిరక్షణచట్టం–1955 పరిధిలోకి వచ్చే కేసుల్లో శిక్ష పడినవారు .
7. దివాళాదారుగా న్యాయ నిర్ణయం కోసం దరఖాస్తు చేసుకున్న వారు.రుణ విమోచన పొందని దివాళాదారు కూడా పోటీకి అనర్హుడు.
8. గ్రామ పంచాయతీ కి వ్యక్తిగతంగా బకాయిపడిన వారు.బకాయిల చెల్లింపులకు నోటీసులు ఇచ్చినా చెల్లించిన వారు పోటీకి అనర్హులు.
9. ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారు కూడా దీనికి అనర్హులే.
10. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేసే ఉద్యోగుల తో పాటు స్థానిక సంస్థల కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఏదైనా అవినీతికి కానీ విశ్వాస ఘాతుకానికి గానీ పాల్పడి ఉద్యోగం నుంచి తొలగించబడితే ఆ రోజు నుంచి ఐదేళ్లు పూర్తయ్యేంతవరకు సర్పంచ్ పోటీకి అనర్హులు.
11. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఏదైనా పనికి కాంట్రాక్టు చేసుకున్నా లేదా నిర్వహణకు ఒప్పందం చేసుకున్నా.. అనర్హులుగా గుర్తించబడతారు.

# 18 కేసులు, రూ.లక్ష రివార్డు కలిగిన నేరస్తుడిని ఎన్కౌంటర్లో చంపిన యూపీ పోలీసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

ఉత్తరప్రదేశ్ ముజఫర్నగర్లో జరిగిన ఎన్కౌంటర్లో రూ. లక్ష రివార్డు, 18 కేసులు కలిగిన మెహతాబ్ అనే నేరస్తుడిని పోలీసులు హతమార్చారు. షామ్లీ నివాసి అయిన మెహతాబ్పై దోపిడీ, చోరీలు సహా 18కి పైగా కేసులు నమోదయ్యాయని నివేదికలు తెలిపాయి. ఈ ఎన్ కౌంటర్ లో ఇద్దరు పోలీసులకు కూడా గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు

# పాలు తాగే వయసులోనే రిచెస్ట్ కిడ్ గా హీరోయిన్ కూతురు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

బాలీవుడ్ నటి అలియా భట్ తన కూతురు రాహాపై అపారమైన ప్రేమను కనబరుస్తుంది. దీనికి కారణం పాలు తాగే వయసులోనే భారతీయ సినీ పరిశ్రమలోనే అత్యంత రిచెస్ట్ కిడ్‌గా రాహా రికార్డు నమోదు చేసుకుంది. తన కూతురి పేరు మీద 250 కోట్ల రూపాయల విలువైన బంగ్లాను రాసిచ్చింది. ఇటీవల ఒక తల్లిగా నేను తన కోసం ఇంకా ఏదో చేయాలనుకుంటున్నాను. ఆమె టీనేజ్‌కి వచ్చేసరికి తనకు ఊహించని ఆశ్చర్యాన్ని కలిగిస్తాను' అని అన్నారు. ప్రస్తుతం ఈ విషయం చర్చనీయాంశమైంది.

# శ్రీవారి అభిషేకానికి పునుగు తైలం!





**తిరుమల నివాస్ న్యూస్ అక్టోబర్ 4**

తిరుమల శ్రీవారికి పునుగు పిల్లుల తైలం ఎంతో ప్రీతిపాత్రమైంది. ప్రతి శుక్రవారం అభిషేకంలో దీన్ని వాడతారు. ఈ తైలం కోసం టీటీడీ పునుగు పిల్లులను ఎస్వీ జూపార్కులో పెంచుతోంది. పిల్లుల పెరినియల్ గ్రంథుల నుండి వచ్చే ద్రవం గట్టిపడి తైలమవుతుంది. దీన్ని ప్రతి గురువారం సేకరించి స్వామివారి సేవకు ఉపయోగిస్తారు.